TIMES OF VARTHA (12-06-24)F_times of varha main (13-2).qxd 6/12/2024 6:07 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 12 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 329 | పేజీలు 06 | వెల : 6/-


## జులై 30 వరకు గడువివ్వండి





- జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు మాజీ సీఎం కేసీఆర్ విజ్ఞప్తి
- జూన్ 15లోపు వివరణ ఇవ్వాలన్న కమిషన్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఛత్తీస్‌గడ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్కేంద్రాల నిర్మాణాలపై వివరణ ఇవ్వాలని జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఏకసభ్య కమిషన్ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరరావు (కేసీఆర్)కు నోటీసులు జారీ చేసింది. వీటిని ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనే ఇచ్చారు. దీనిపై తాజాగా తనకు వివరణ ఇచ్చేందుకు జులై 30వ తేదీ వరకు గడువు కావాలని కేసీఆర్ కోరారు. ఈ విజ్ఞప్తిని కమిషన్ తిరస్కరించింది. జూన్ 15వ తేదీలోపు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పై అంశాలపై ఏకసభ్య కమిషన్ ఇప్పటికే పౌరసమాజం నుంచి పిటీషన్లు స్వీకరించింది. ఈ అంశాలతో సంబంధం ఉన్న 28 మందికి ఏప్రిల్ నెలలోనే నోటీసులు జారీ చేసింది. దానిలో భాగంగా సోమవారం టీజీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో మాజీ సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకరరావు, ఇంధనశాఖ మాజీ కార్యదర్శి సురేష్‌చందా (రిటైర్డ్) కమిషన్ ఎదుట హాజరై తమ వాదన వినిపించారు. మంగళవారం ఇంధన శాఖ మాజీ కార్యదర్శులు అర్వింద్ కుమార్, ఎస్కే జోషి (రిటైర్డ్)లు కమిషన్ ఎదుట హాజరయ్యారు. వారిని విచారించిన కమిషన్ పలు విషయాలపై వివరణలు కోరింది. ప్రభుత్వ స్థాయిలో తీసుకున్న నిర్ణయాలనే తాము అమలు చేశామని వారు చెప్పినట్టు సమాచారం.

## ప్రియాంక పోటీ చేసివుంటే..

# మోడీ ఓడిపోయేవారు

- అది ఫ్యామిలీ క్యాబినెట్ వారసత్వాలకు పెద్దపీట..
- మా త్యాగాన్ని బంధుప్రీతిగా మోడీ విమర్శ
- ఎన్డీఏ మంత్రివర్గంలో ఉన్నదెవరు..? : రాహుల్ నిలదీత

**రాయబరేలీ :** ప్రధాని మోడీ తాజా మంత్రివర్గంపై రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అదొక కుటుంబ మంత్రివర్గమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. తరతరాలుగా సాగుతున్న పోరాటం, సేవ, త్యాగాలను బంధుప్రీతిగా విమర్శించేవారు (మోడీ) తమ మంత్రివర్గంలో వారసత్వాలకు పెద్ద పీట వేశారని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే, 'మాటలకు చేతలకు మధ్య వ్యత్యాసం ఉంటే ఆ వ్యక్తిని నరేంద్ర మోడీ అని అంటారు' అని అన్నారు. మోడీ తన నూతన మంత్రివర్గంలో మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడు కుమారస్వామి, కేంద్ర మాజీ మంత్రి మాధవరావు సింధియా కుమారుడు జ్యోతిరాదిత్య సింధియా, అరుణాచల్ ప్రదేశ్ స్పీకర్ రించిన్ ఖరు కుమారుడు కిరణ్ రిజిజు, మహారాష్ట్ర మాజీ మంత్రి ఏకనాథ్ ఖడ్సే కోడలు రక్ష ఖడ్సేకు, మాజీ ప్రధాని చరణ్ సింగ్ మనవడు జయంత్ చౌదరికి స్థానం కల్పించడాన్ని రాహుల్‌గాంధీ ప్రస్తావించారు. అలాగే, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ కుమారుడు రామ్‌నాథ్ ఠాకూర్, మాజీ కేంద్ర మంత్రి ఎర్రం నాయుడు కుమారుడు రామ్ మోహన్ నాయుడు, మాజీ కేంద్ర మంత్రి వేద్ ప్రకాశ్ గోయల్ కుమారుడు పీయూష్ గోయల్, హర్యానా మాజీ మంత్రి రావు బీరేంద్ర సింగ్ కుమారుడు ఇంద్రజీత్ సింగ్‌కు మంత్రులుగా అవకాశం ఇవ్వడాన్ని ఆయన గుర్తు చేశారు.



ప్రియాంక పోటీ చేసివుంటే..

తాజా లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నియోజకవర్గం నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేసి ఉంటే ప్రధానమంత్రి మోడీ అక్కడ కనీసం రెండు లక్షల ఓట్ల తేడాతో ఓడిపోయేవారని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. రాయబరేలీలో నిర్వహించిన కృతజ్ఞాతా సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ బలాన్ని తగ్గించడానికి రాయబరేలీ, అమేథితో పాటు దేశంలోని ఇతర నియోజకవర్గాల్లో ఇండియా వేదిక పార్టీలు ఐక్యంగా పోరాటం చేశాయని అన్నారు. ఎన్నికల ఫలితాలపై అహంకారానికి లోను కాకుండా, ప్రజల ప్రయోజనాల కోసం ఇండియా వేదిక ఎంపీలు పనిచేస్తామని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా తెలిపారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవంలో సామాన్య ప్రజలను విస్మరించిన మోడీ పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులకు ప్రాధాన్యత ఇచ్చారని, అయోధ్యలో ఓటమితో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కూడా పాల్గొన్నారు. రాయబరేలీలో కాంగ్రెస్‌ను గెలిపించినందు కు ఓటర్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరుగురిపై చార్జిషీట్

- పరారీలో ఇద్దరు నిందితులు
- వ్యూహం ప్రకారమే ట్యాపింగ్ చేశారని అభియోగం
- ఇద్దరికి బెయిల్‌పై నేడు నిర్ణయం




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మొత్తం ఆరుగురు నిందితులపై మంగళవారం నాంపల్లి కోర్టులో కేసు దర్యాప్తు చేస్తున్న పంజాగుట్ట స్పెషల్ టీమ్ అధికారులు చార్జిషీట్ దాఖలు చేశారు. ఎస్ఐజీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు, అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ, ఎస్ఐజీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, ఐ న్యూస్ ఛానల్ సీఈఓ శ్రవణ్‌కుమార్‌పై చార్జిషీట్ దాఖలైంది. అందులో ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్ పరారీలో ఉన్నట్టు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు విపక్షాలకు చెందిన పలువురు నాయకులు, వ్యాపారులు, సెలబ్రిటీలు, ప్రముఖులు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లపై ఒక వ్యూహం ప్రకారం పై నిందితులు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని తెలిపారు. ముఖ్యంగా ఎస్ఐజీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు మరికొందరు టీమ్‌గా ఏర్పడి ఫోన్ ట్యాపింగ్ చేశారని పేర్కొన్నారు. ప్రధానంగా ఎన్నికల సమయంలో విపక్షాలకు చెందిన నాయకుల ఫోన్ల ట్యాపింగ్‌కు పాల్పడి భారీ మొత్తంలో వారికి చెందిన కోట్ల రూపాయల డబ్బులను సీజ్ చేశారని చార్జిషీట్‌లో వివరించారు. ఫోన్‌ట్యాపింగ్ కోసం ఎస్ఐజీ కార్యాలయంలోనే ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి పదిహేడుకుపైగా కంప్యూటర్లతో వాటికి అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఫోన్ ట్యాపింగ్ పరికరాలను అమర్చి మరీ ఆపరేషన్లకు పాల్పడ్డారని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. వీరంతా కలిసి దాదాపు 1400 మందికిపైగా ప్రముఖుల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్టు తెలిపారు.

# ఎక్కడో లెక్క తప్పింది

- కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో లోపం ఎక్కడుంది.. ఏం జరిగిందనే విషయం తెలుసుకుంటాం
- ఎవరి ప్రమేయమైనా ఉందా అన్న అంశాన్ని పరిశీలిస్తాం
- నిర్మాణ సంస్థల ప్రతినిధులను విచారణకు పిలుస్తాం
- బ్యారేజీలపై నిజాయితీగా సమాచారం ఇవ్వండి
- 25లోగా సంబంధిత ఇంజినీర్లు అఫిడవిట్లు సమర్పించాలి
- విచారణ సందర్భంగా జస్టిస్ ఘోష్





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకంలోని బ్యారేజీల విషయం లో నిజాయితీగా స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు తెలపాలని జస్టిస్ పి.సి ఘోస్ సంబంధిత ఇంజనీర్ల ను ఆదేశించారు. తన విచారణ లో వెల్లడించిన విషయాలను , అ భిప్రాయాలను ఈ నెల 25లోపు అఫిడవిట్ల రూపంలో సమర్పించాలన్నారు. గోదావరి నదిపై ని ర్మించిన మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవ టం, ఎగువన ఉన్న అన్నారం, సుందిళ్ల బ్యారేజిలు బుంగలు పడటం నీటి లీకేజిలు, బ్యారేజిల డిజైన్లు ,ఉన్నత స్థాయి కమిటి నిర్ణయాలు, ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా అంచనాల పెంపుదల తదితర అంశాలకు సంబంధించి నిజాలను నిగ్గు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ జరిపిస్తోంది. ఈ నేపధ్యంలో విచారణ ప్రక్రియలో భాగంగా మేడిగడ్డ సహా కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై ఇంజనీర్లు అందరూ అఫిడవిట్లు దాఖలు చేయాలని విచారణ కమిషన్ చైర్‌పర్సన్ జస్టిస్ పినాకీ చంద్ర ఘోష్ తెలిపారు. విచారణ ప్రక్రియలో భాగంగా కమిషన్ ముందు మంగళవారం నీటిపారుదల శాఖకు చెందిన 20 మందికి పైగా ఇంజినీర్లు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణం, నాణ్యతా నిర్వహణ, డ్యాం సేఫ్టీ ఇంజినీర్లు ఇందులో ఉన్నారు. డిజైన్లు, అధ్యయనాలు, గమనించిన అంశాలు, తీసుకున్న చర్యలు, తదితరాల గురించి ఇంజినీర్లను విచారణ చేశారు. కమిషన్ ముందు చెప్పిన అంశాలను అఫిడవిట్ల రూపంలో దాఖలు చేయాలని కమిషన్ ఇంజినీర్లను ఆదేశించింది.

మూడు ఆనకట్టల బాధ్యతలు చూసిన ఇంజినీర్ల విచారణ జరుగుతోందన్న జస్టిస్ పీసీ ఘోష్, ఇంజినీర్లు అందరినీ ఈ నెల 25వ తేదీలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని చెప్పారు. అఫిడవిట్ ద్వారా అయితే అన్ని అంశాలు రికార్డు అవుతాయన్నారు. బ్యారేజీల విషయంలో లెక్కలు ఎక్కడో తప్పినట్లు కనిపిస్తోందన్న జస్టిస్, సమస్యలు రాకపోయి ఉంటే ప్రజలకు చాలా ఉపయోగపడేవని పేర్కొన్నారు. లోపం ఎక్కడుంది, ఏం జరిగిందన్న విషయమై తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎవరి ప్రమేయం అయినా ఉందా అని కూడా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు జస్టిస్ ఘోష్ తెలిపారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులను కూడా విచారణకు పిలుస్తామని అన్నారు. ఈ విచారణలో భాగంగా డ్యాం సేఫ్టీ చట్టానికి లోబడి తీసుకున్న చర్యలు, సూచనలను కూడా ఇంజినీర్ల ద్వారా తీసుకుంది. ఇదే సమయంలో ఆయా సందర్భంగా నిర్మాణ సంస్థ, నీటిపారుదలశాఖ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, పైఅధికారులతో సంప్రదింపులు, వారి ఆదేశాల అమలు సహా సంబంధించిన అంశాలపై కూడా కమిషన్ ఇంజినీర్లను ప్రశ్నించింది. సమస్యలు తలెత్తినప్పటికీ మరమ్మత్తులు ఎందుకు చేయలేదని, అందుకు గల కారణాలపై కూడా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో ఇంజినీర్లను ఆరా తీసింది. తొలిరోజు ముగ్గురు రిటైర్ట్ ఈఎన్సీలు మురళీధర్(జనరల్) వేంకటేశ్వర్లు(కాళేశ్వరం ప్రాజెక్టు ), నరేందర్ (డిజైన్స్)తోపాటు ఎస్ఈలు చంద్రశేఖర్ ,బసవరాజు తదితరులను కమీషన్ విచారణ చేసింది. బుధవారం కూడా విచారణ ప్రక్రియ కొనసాగనుంది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 12-06-2023


## పిర్యాదులు పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్

నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గ్రామగ్రామాన ఏర్పాటు చేసిన పిర్యాదుల పెట్టెలో మండలానికి సంబంధించి ప్రజలు వేసిన పిర్యాదుల వివరాలను బిక్నూర్ మండల కేంద్రం లో స్థానిక లకు మండల బీజేపీ నాయకులు తరుపున దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రమణ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు ఉంటే నేరుగా తనకే సంప్రదిస్తే పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఫిర్యాదుల పెట్టేను ఏర్పాటు చేశారని అందులో భాగంగా వచ్చిన ఫిర్యాదుల్లో రెవెన్యూ, రేషన్ కార్డులకు సంబంధించిన పిర్యాదులను గారికి,పించన్,పారిశుధ్యం కు సంబంధిన పిర్యధులను గారికి ఇవ్వడం జరిగిందని,గత కొన్ని రోజులుగా ఎన్నికల కోడ్ దృష్ట్యా అధికారులకు ఇవ్వడం కుదరలేదు అన్నారు. వీటి పరిష్కారం విషయంలో అధికారులు కి వివరణ ఇస్తారని అన్నారు.భూమి సంబంధిన సమస్యల 103 పిర్యాదులు,4 రేషన్ కార్డు పిర్యాదులు,గారికి పారిశుద్యం గురించి 12,పించన్ గురించి 35 పిర్యాదులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు..

# సమస్య పరిష్కరించని పక్షంలో సమ్మెకు వెనకాడబోం

### కలెక్టరేట్ ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వము మధ్యాహ్న భోజన కార్మికులకు మాట ప్రకారము వేతనాలు రూ.10వేలు పెంచి ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న 10 కోట్ల బిల్లులన్నీ కూడా ఇవ్వాలని ఇవ్వని పక్షంలో సమ్మె చేయటానికి వెనుకాడ మని మధ్యాహ్నం భోజనం కాదు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపునూరు చక్రపాణి మాట్లాడుతూ గత 23 సంవత్సరాలలో ఇంతవరకు ఐదు నెలల పెండింగ్ బిల్లులు ఏ ప్రభుత్వం కూడా పెండింగ్లో పెట్టలేదన్నారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత బడ్జెట్ లేదని, లో బడ్జెట్ ఉన్నదని గత ప్రభుత్వం బాకీ చేసి ఉన్నది అని బడ్జెట్ ఇవ్వలేని పరిస్థితులను చెప్పి నానారకాల సాకుతో జిల్లాకు పది కోట్ల రూపాయలు పెండింగ్లో పెడతా ఉన్నదన్నారు. మరి మధ్యాహ్న భోజన కార్మికులు ఏ విధంగా చేస్తారనేది ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఇప్పుడు ఉన్న నిత్యవసర వస్తువులు మాత్రం ఆకాశాన్ని అంటుతున్న సంసారాలే నడిపించుకోలేని పరిస్థితి ఉంటే ఇప్పుడు ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని పిల్లలకు అందించడంలో బిల్లులు పెండింగ్లో ఉంటే ఇప్పటికే కుదవ పెట్టిన బంగారంగాన్ని, కుదువు పెట్టిన పుస్తెలతాడుతో ఇండ్ల స్థలాలతో పాటు సతమతమవుతుంటే మళ్లీ పాఠశాలలు పున ప్రారంభమవుతున్న పరిస్థితుల్లో ఇంతవరకు బిల్లులు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వానికి మేము ఒకటే తెలియజేసుకుంటున్నాము ఖచ్చితంగా నాలుగు, ఐదు రోజులలో పెండింగ్ బిల్లులు మొత్తం క్లియరెన్స్ చేస్తే తప్ప రాబోయే కాలంలో మేము వంట చేయలేని పరిస్థితి ఉందని స్పష్టం చేశారు.అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తాము, నిత్యవసర వస్తువులన్నీ సరఫరా చేస్తాము అని చెప్పడం జరిగిందని అది ఇంతవరకు ప్రభుత్వము ఆలోచిస్తుంది కాబట్టి ఈ పై సమస్యలను కూడా పరిష్కరించాలని, అదేవిధంగా వంటపాత్రలు గత 14 సంవత్సరాల కిందట ఇవ్వడం జరిగినది వంటపాత్రలు పాడైపోయినవని, ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నట్లు గుర్తింపు కార్డులు ఇవ్వాలని గత ప్రభుత్వాలకు చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరించినన్నారు కాబట్టి ఈ ప్రభుత్వాన్ని మేము ప్రేమతో ఎన్నుకున్నాం కాబట్టి దయచేసి మీరందరి ఐడెంటి కార్డులు, వంట పాత్రలు, కార్మికుడికి ప్రమాద బీమా సౌకర్యము, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రతి పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలన్నీ పరిష్కరించని ఎడల సమ్మెకు వెనకాడమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మి, కవిత, నరేష్, గంగాధర్,లలిత,రూప,ప్రతి మండలాల నుంచి వచ్చిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనాధకు ఆర్థిక సహాయం అందజేసిన మెజీషియన్ సంతోష్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన కురుమ గంగయ్య (70) అనే అనాధ వృద్ధునికి మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన మెజీషియన్ సంతోష్ కుమార్ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం వృద్ధుడు గంగయ్య కు రెండు జతల బట్టలు పండ్లు ఇతర వంట సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా మెజీషియన్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి అనాధ వృద్ధులకు సహాయం చేసేందుకు పలువురు దాతలు ముందు కు రావాలని కోరారు.

## బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృంద మండలం లోనిగోర్గల్,హసన్పల్లి,నిజాంసాగర్ ,బంజ పల్లి, గ్రామాల్లో సోమవారం బడి ఈడు పిల్లల్ని బడిలో నమోదు చేయించడానికి ఇంటింటికి తిరుగుతూ పిల్లల్ని విద్యార్థులను బడిలో నమోదు చేయించారు.హసన్పల్లి గ్రామంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఉపాధ్యాయ బృందం, పిఎస్ సుల్తాన్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప ఉపాధ్యాయ బృందం మరియు వడ్డేపల్లి గ్రామంలో ఉపాధ్యాయ బృందం పిల్లల్ని తల్లిదండ్రులతోనే మాట్లాడి బడిలో నమోదు చేయడం జరిగింద న్నారు. నిజం సాగర్ ప్రధానోపాధ్యాయులు నందల రామచందర్ మాట్లాడుతూ నిజాంసాగర్ కాంప్లెక్స్ పరిధిలో అన్ని గ్రామాల్లో బడి ఈడు పిల్లల్ని బడిలో 100% నమోదుచేయడానికిఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని, పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫాంలు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం స్కాలర్షిప్ కూడా అందించడం జరుగుతుందన్నారు.అందుకని అందరు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేయాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశం, రాజదర్, వెంకటి ,విజయ్ కుమార్, సంఘమిత్ర, శైలజ, తదితరులు, పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ మెస్ బిల్లులు చెల్లించాలని ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కి సమర్పించడం జరిగింది.ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ వంట కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ మెస్ బిల్లులను వెంటనే చెల్లించాలని, అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని, అయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పదివేల రూపాయల గౌరవ వేతనం చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.వంట సరుకులను,గ్యాస్, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని లేదా స్లాబ్ రేటును 25 రూపాయలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఎండి ముస్తఫా,నీలాబాయి,స్వరూప, మల్లమ్మ,సాయన్న జయన,సుంకు బాయ్,తదితరులు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇన్చార్జి ఏనుగుల రవీందర్ రెడ్డికి విమానాశ్రయంలో ఘన స్వాగతం



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

లోకసభ ఎన్నికల ప్రచార పర్వం ముగియడంతో బాన్స్వాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే ఏనుగల రవీందర్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లారు. అమెరికా పర్యటన పూర్తిచేసుకుని మంగళవారం తెల్లవారుజామున రాష్ట్రానికి తిరిగి వచ్చారు. ఏనుగుల రవీందర్ రెడ్డి తన పర్యటన విజయవంతంగా ముగించుకొని వస్తున్న సందర్భంగా బాన్స్వాడ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున విమానాశ్రయం వద్దకు చేరుకొని ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించి రవీందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ పాల్గొన్నారు.

## జాతీయ ఛాంపియన్షిప్లో ప్రతిభ కనబరిచిన తక్కడపల్లి గ్రామ విద్యార్థిని



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

కేరళలోని జూబ్లి మెమోరియల్ హాల్,త్రివేంద్రం నందు 7వ, 8వ , 9 జూన్ 2024 లో జరిగిన 12వ చెస్ బాక్సింగ్ జాతీయ ఛాంపియన్షిప్లో ప్రతిభ తక్కడపల్లికి సీనియర్ మహిళా విభాగంలో 3 బంగారు పతకాలు, సబ్ జూనియర్ రుషాంక్ రెడ్డికి , మాస్టర్ ఉమెన్ సోని రెడ్డి కి, చెరొక బంగారు పతకం, సీనియర్ పురుషుల విభాగంలో విజయ్ రాఘవేంద్ర రావు వెండి పతకం సాధించారు. ప్రతిభ తక్కడపల్లికి జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు స్పాన్సర్షిప్ అందించిందుకు ప్రతిభ తక్కడ్ పల్లి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీమ్ తెలంగాణ కు ట్రావెలింగ్ స్పాన్సర్షిప్ అందించిన పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే బాన్సువాడ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డికి విమానాశ్రయంలో స్వాగతం

### బోర్ల గ్రామ ఎంపిటిసి సభ్యురాలు శ్రావణి దేవేందర్ రెడ్డి.....



టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు మంజుల రవీందర్ రెడ్డి విదేశీపర్యటన పూర్తిచేసుకుని మంగళవారం స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా శంషాబాద్ ఎయిర్పోర్టులో బోర్లం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా శాలువా,బొకేతో సన్మానించి స్వాగతం పలికినా ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి దేవేందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జామా మజీద్ ఎక్స్ సదర్స్ దడిగే హైమద్, మహబూబ్, మజీద్ సెక్రెటరీ సయ్యద్ మంజూరు,మన్నే బలరాం,నింగమొల్లగంగారం (కేశ్ పల్లి),పెద్దపట్లోళ్లదేవేందర్ రెడ్డి. (మలిదశ ఉద్యమ ఫోరం డివిజన్ ప్రధాన సలహాదారు,బాన్సువాడ) బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## డీఈఓకు కృతజ్ఞతలు తెలిపిన పీజీపేట, టీఎస్ పేట సంఘం బాధ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారికి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.వ్యాయామ ఉపాధ్యాయుల పదవి ఉన్నతీకరణ అయిన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్ ను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పై విషయాను సారం గత కొన్ని సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయులు పోరాటం చేస్తున్న వ్యాయమ ఉపాధ్యాయుల అప్గ్రేడిషన్ సమస్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి నిజామాబాద్ జిల్లా వ్యాయమ ఉపాధ్యాయ సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు.గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల అబ్రిడేషన్ సమస్య తీరిందని,పాఠశాలలో ఉన్న విద్యార్థుల క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం వ్యాయామ ఉపాధ్యాయుల అప్ గ్రేడ్ అయిందన్నారు.నిజామాబాద్ జిల్లాలో మొత్తం జిల్లా పరిషత్ పాఠశాలలు 79,ప్రభుత్వ పాఠశాలలో 9,మొత్తం 88 పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు ఉన్నతీకరించ బడ్డాయన్నారు.జిల్లాకు 88 పోస్టులు మంజూరు చేయబడ్డాయని దీనికి సహకరించిన రాష్ట్ర సంఘ అధ్యక్షుడు డాక్టర్ సోమేశ్వర్ రావు కు, అధ్యక్షడు డాక్టర్ రాఘవరెడ్డికి,ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి గౌడ్ కు ఈ సందర్భంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు.జిల్లా వాయ్యమా ఉపాధ్యాయ సంఘ చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డికి,జిల్లా సంగం మాజీ అధ్యక్షుడు.అనిల్,రిటైర్డ్ వ్యాయమ ఉపాధయ్యులకు,ఈ సమస్య పరిషరానికి తమవంతు సహకరించిన వివిధ ఉపాధ్యాయ సంఘాలకు,పండిత వాయ్యమా ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ,వీరితో పాటు ఈ సమస్యను పరిష్కారానికి సహాయపడిన పత్రికా మిత్రులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజిపేట,టీఎస్ పేట సంఘాల అధ్యక్షులు టి. విద్యాసాగర్ రెడ్డి, బద్దం గోపిరెడ్డి,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా క్రీడల నిర్వహణ కార్యదర్శి కే.సంగీతరావు,మల్లేష్ గౌడ్,కస్తూరి శ్రీనివాస్,గొట్టిపాటి వెంకటేశ్వరరావు,వెంకట్ రాములు,కృష్ణంరాజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అనాధ పిల్లలకు సామాజిక కార్యకర్త సనా పటేల్ చేతుల మీదుగా మంగళవారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనాధ పిల్లలు అంటే దేవుళ్లతో సమానమని అటువంటి పిల్లలకు మనం సహాయం అందిస్తే మనసు తృప్తిగా ఉంటుందని సనా పటేల్ అన్నారు. ఇటువంటి పిల్లల కోసం దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. విద్యార్థులు బాగా చదువుకుని అందరి మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ నిరాశ్రిత సేవా కేంద్రము సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-06-24)F_times of varha main (13-2).qxd 6/12/2024 6:07 AM Page 3



# ఐఎన్టీయూసీ తోనే కార్మిక హక్కుల సాధన



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ), యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ తోనే సింగరేణి అభివృద్ధి, కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన సాధ్యపడుతుందని యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్ లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ముందుగా సింగరేణి ఉద్యోగుల డిపెండెంట్ ల ఉద్యోగ వయస్సు 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచినందుకు గాను బ్రాంచ్ తరపున యూనియన్ నాయకుడు జనక్ ప్రసాద్ కు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గడిచిన పది ఏండ్లల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్, సింగరేణి లో టిబిజికెఎస్ లు అధికారంలో ఉండి,కార్మిక హక్కులను కాపాడుతామంటూ ప్రగల్భాలు పలికి,కార్మిక హక్కులను కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. సింగరేణి కార్మికులు కొన్ని సంవత్సరాలుగా డిపెండెంట్ ల వయస్సు పెంపు కొరకు ఎదురుచూసి,చూసి వారి కండ్లు కాయలు కాచాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగాలకు వయస్సును పెంచిన సింగరేణి డిపెండెంట్ లకు మాత్రం పెంచలేదన్నారు.సింగరేణిలో మెడికల్ బోర్డు సక్రమంగా, సరైన సమయంలో నిర్వహించకపోవడం, కరోన కాలంలో మెడికల్ బోర్డు నిర్వహించుకోవడంతో చాలామంది కార్మికుల డిపెండెంట్ల వయస్సు మీరి ఎంతో మనోవేదనకు గురయ్యారని, అయినప్పటికీ అప్పుడు గుర్తింపు సంఘమైన టిబిజికెఎస్ పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. అప్పటి స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ అసెంబ్లీలో వయస్సు పెంచాలని ప్రస్తావించగా, అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వయస్సు పెంపు పై వాగ్దానం చేసి,హామీని విస్మరించారని విమర్శించారు. అనంతరం రాష్ట్రంలో కొలువు దిరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం,కార్మికుల కోసం,వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,ఇచ్చిన హామీని నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువ దీరిన అనంతరం ఐఎన్టీయూసీ నేత బి జనక్ ప్రసాద్ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారు ఎంత కాలం నుంచి ఎదురుచూస్తున్నా సొంతింటి పథకం,పెర్క్స్ పై ఐటి మినహాయింపు, వయస్సు పెంపు తదితర హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడని,జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల ఇచ్చిన హామీ మేరకు సింగరేణి యాజమాన్యం వయస్సు పెంపు ఉత్తర్వులు జారీ చేసిందని,ఇది ఐఎన్టీయూసీ విజయమని తెలిపారు. కార్మిక సమస్యలపై జనక్ ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యేల తో పలు మార్లు చర్చలు జరిపారని గుర్తు చేశారు. ఐఎన్టియుసి ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఉంటూ, కార్మికుల కోసం, కార్మికుల హక్కుల రక్షణ కోసం పని చేస్తుందన్నారు. ఊకదండు ఉపన్యాసాలు ఇచ్చి కార్మిక సమస్యలను పట్టించుకోని సంఘం ఐఎన్టీయూసీ కాదని స్పష్టం చేశారు. ఎల్లప్పుడూ సింగరేణి అభివృద్ధి,కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐఎన్టీయూసీ కృషి చేస్తుందన్నారు. ఐఎన్టీయూసీ నేత జనక్ ప్రసాద్ రాష్ట్ర కనీస వేతన మండలి చైర్మన్ గా ఎన్నిక కావడంతో రాష్ట్రంలోని అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఎర్ర జెండా పేరు చెప్పుకొని సింగరేణిలో గెలిచిన ఏఐటియుసి,గెలిచి ఐదు నెలల కాలంలో కార్మిక సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు.ఐఎన్టియుసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాయి బాట కార్యక్రమంలో కార్మికులు తమ సమస్యలు అనేకం ఐఎన్టీయూసీ దృష్టికి తీసుకు వస్తున్నారు.కార్పొరేట్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించక పోవడంతో రిఫరల్ కి వెళ్ళిన కార్మికులకు వైద్యం అందించేందుకు ఆయా ఆసుపత్రులు నిరాకరిస్తున్నారని, యాజ మాన్యానికి తొత్తుగా మారిన ఏఐటియుసి కార్మికులకు ద్రోహం చేస్తుందని విమర్శించారు.డిప్యూటేషన్ పై వెళ్లిన కార్మిక ులను వర్క్ షాప్,ఓసిపి లలో సూపర్వైజర్లు గంట వేతనం కోత విధిస్తున్నారని,గని ప్రమాదాలు జరిగినప్పుడు అధి కారులు,ఆస్పత్రి వైద్యులతో కుమ్మక్కై,సెకండ్ రిపోర్ట్ ఇవ్వకుండా కార్మికులకు నష్టం చేకూర్తున్నారన్నారు.ఇవన్నీ కార్మిక సమస్యలు ఏఐటీయూసీ దృష్టికి రావడం లేదా అని ప్రశ్నించారు.కార్మికులకు నష్టం వాటిల్లుతున్న ఏఐటియుసి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వివరించడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా కార్యదర్శి దొరిశెట్టి చంద్రశేఖర్,సహాయ కార్యదర్శి కారుకూరి తిరుపతి, నాయకులు శనిగారపు రాములు,ఆడెపు శ్రీకాంత్,కొప్పుల బాపు, తిరుపతి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోర్లం గ్రామ బీఆర్ఎస్ నాయకుల జన్మదిన వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ అంబేద్కర్ విగ్రహంవద్ద గల చౌరస్తాలో బాన్సువాడ మండల బి ఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు సయ్యద్ మెహరాజ్ , బోర్లం గ్రామ బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమిన్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బోర్లం గ్రామ రెడ్డి సంఘం, అధ్యక్షులు పెద్ద పట్లోళ్ల పర్వా రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్,మండల బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ జలీల్, మండల బీఆర్ ఎస్ పార్టీ కోశాధికారి మన్నె చిన్న సాయిలు,గంగ పుత్ర సంఘం అధ్యక్షులు గూల దుర్కి గంగాధర్, సొసైటీ డైరెక్టర్ మన్నె రమేష్, నాయకులు.సునుగురు సత్యం కల్లూరి రాజారామ్, మమ్మాయి లక్ష్మణ్, జగ్గ ఆనంద్, మన్నె అనిల్, ఎర్రోళ్ల బాలు, సయ్యద్ వహిద్ రాజ్ కుమార్,అంజయ్య, అఫ్రోజ్, సమీర్, షాదుల్లా, అఫ్రోజ్, అల్తమష్, తదితరులు, పాల్గొన్నారు.

# ఒడ్డు పై జారిపడి ఒకరు మృతి



**టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్**

ఒడ్డుపై నుంచి నడుస్తూ చెరుకు తోటలో నీరు పారపెట్టేందుకు వెళుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ పడిపోవడంతో కూలీ మృతిచెందిన ఘటన బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.గ్రామానికి చెందిన ఇటిక్యాల శ్రీనివాస్ రెడ్డి వద్ద,అదే గ్రామానికి చెందిన రాచకొండ గంగయ్య ( 65) వ్యవసాయ కూలీల పని చేస్తున్నారు.చెరుకు తోటలో నీరు పారా పెట్టినందుకు వెళ్ళొస్తానని పటేల్ ఇంట్లో చెప్పి భావి వద్దకు వెళ్లాడు.సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో పటేల్ కుటుంబ సభ్యులు ఆయన కోసం రాత్రంతా వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు.ఈరోజు వ్యవసాయ భావి వద్ద వెళ్లి చూడగా పారుతున్న నీటిలో గంగయ్య మృతి చెంది ఉన్నాడు.ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు.ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ మేరకు బిక్కనూర్ ఎస్సై సాయికుమార్ నేతృత్వంలోని పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించారు.మృతిని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

# పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి కార్మికులు రానున్న రోజుల్లో వారి సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ చేయు పోరాటాలకు సిద్ధం కావాలని సింగరేణి కాంగ్రెస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు పిలుపునిచ్చారు. ఏరియాలోని కేకే ఓసిపి లో మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే ఉద్యోగుల వారసుల ఉద్యోగ వయోపరిమితి 35 సంవత్సరాలు 40 సంవత్సరాలకు పెంచుకోవడం జరిగిందని, ఇది శుభ పరిణామం అని తెలిపారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ల కృషి ఫలితంగానే వయస్సు పెంపు సాధించుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో సొంతింటి కల సాకారం, పెర్క్స్ పై ఐటి యాజమాన్యం చెల్లించే డిమాండ్లను పరిష్కారం చేసుకోవడం జరుగుతుందన్నారు. లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేసి, హక్కులను సాధించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు ఎన్నికల సమయంలో కార్మికులు ఇచ్చిన హామీలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి యూనియన్ కు వెంటనే గుర్తింపు పత్రం అందజేసి, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం స్ట్రక్చర్స్ సమావేశాలు ఏర్పాటు చేసి, సమస్యలు పరిష్కరించాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాల నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇవ్వాలని, ఈ విషయమై త్వరలోనే ఏఐటీయూసీ ప్రతినిధి బృందం సింగరేణి సిఎండిని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, చర్చిస్తామని తెలిపారు. లేని ఎడల ఆందోళనలకు పిలుపునిస్తామన్నారు. అనంతరం ఓసిపి కార్మిక సమస్యలపై ఓసిపి యాజమాన్యంతో చర్చించి, వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ నాయకులు సోమిశెట్టి రాజేశం, పెద్దపల్లి బానయ్య, ఆంథోనీ దినేష్, కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, కేకే ఓసిపి పిట్ ఇంచార్జ్ రాజేష్ యాదవ్, నాయకులు గోమాసే తిరుపతి, మైనింగ్ స్టాప్ ఇంచార్జ్ గోపతి సత్యనారాయణ, మైన్, సేఫ్టీ కమిటీ సభ్యులు షిఫ్ట్ ఇంచార్జులు, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు జెట్టి మల్లయ్య, వెల్ది ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు సార్లు నాట్ విల్లింగ్ ఆప్షన్ ఇచ్చిన వారి పేర్లు తొలగించాలి

## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కు ఫిర్యాదు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ఉపాధ్యాయ పదోన్నతుల సీనియారిటీ జాబితా నుంచి గతంలో పదోన్నతుల సందర్భంగా రెండుసార్లు నాట్ విల్లింగ్ ఆప్షన్ ఇచ్చిన ఉపాధ్యాయుల పేర్లు తొలగించి అర్హత కలిగిన ఉపాధ్యాయుల పేర్లు పదోన్నతుల జాబితాలో చేర్చాలని,సబ్జెక్టుల వారీగా పదోన్నతుల కోసం ఏర్పడిన ఖాళీల సంఖ్యను కూడా విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటీఫ్) జిల్లా కమిటీ పక్షాన జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డి.సత్యానంద్,జిల్లా కార్యదర్శి జి.ఆనందం,జిల్లా కమిటీ సభ్యులు ఈ. శ్రీనివాస్, ఎం.భాజన్న పాల్గొన్నారు.

# పది రోజుల్లో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ల సర్వే పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాహుల్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలో మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటి నల్ల కనెక్షన్ల సర్వే పది రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాహుల్ సూచించారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లోన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మిషన్ భగీరథ ఈఈ వెంకటేశ్వర్లు లతో కలిసి, జిల్లా పంచాయతీ, డివిజన్ పంచాయతీ అధికారులు, ఎంపిడిఓ లు, మండల పంచాయతీ అధికారులు, ఏపిఓ లు, పంచాయతీ కార్యదర్శులు, టిఏ లు, ఎఫ్ఏ లతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ మాట్లాడుతూ, మిషన్ భగీరథ పథకంలోని ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వేను మొబైల్ యాప్ ద్వారా 10 రోజులలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నల్ల కనెక్షన్లు కలిగిన నివాసాలు, ఇంకా ఇవ్వాల్సిన నల్లా కనెక్షన్లు, నూతనంగా నిర్వహించబడిన నివాసలకు ఇవ్వవలసిన నల్లా కనెక్షన్లు, ఇతరత్రా పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని జిల్లా వ్యాప్తంగా సేకరించి, యాప్ లో నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రతి ఇంటికి వెళ్లి, ఇంటి యజమానితో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్లు, కులం, మహిళా, పురుషులు, చరవాణి, ఇతర వివరాలు, నీటి సరఫరాకు సంబంధించి ఫోటోలు యాప్లో పొందుపరచాలని తెలిపారు. కార్యదర్శులను సమన్వయం చేసుకొని ఇంటింటి సర్వేను పది రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారి వెంకటేశ్వర్రావు, అదనపు పంచాయతీ అధికారి, అదనపు గృహ నిర్మాణాభివృద్ధి అధికారి, డివిజన్ పంచాయతీ అధికారి, ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్లు మల్లేష్, రాజేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల వికాసానికి బ్రైటర్ మైండ్స్ శిబిరం నిర్వహించడం అభినందనీయం

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

పిల్లలు ఎలాంటి భావోద్వేగాలకు లోను కాకుండా భౌతిక, మానసిక వికాసానికి శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో బ్రైటర్ మైండ్స్ వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సమక్షంలో శిక్షణ పొందిన పిల్లలు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలోని వివిధ రకాల మాధ్యమాలు, పరికరాలతో మనుషుల ఆలోచన శక్తి క్షీణిస్తుందని, చిన్నతనం నుండి పిల్లల మెదడుపై ఒత్తిడిని తగ్గిస్తూ, వారు భావోద్వేగాలకు లోను కాకుండా విద్య, పోషకాహారం, భౌతిక, మానసిక వ్యాయామం, మంచి నిద్ర, ఆధ్యాత్మికమైన ప్రశాంత వాతావరణంలో పెరిగేలా కృషి చేయాలన్నారు. బ్రైటర్ మైండ్స్ శిబిరంలో మెదడుకు వ్యాయామం, ప్రాణాయామం, యోగ, ముద్ర, జ్ఞాపకశక్తి, వినోద ఆటలు, చిత్రలేఖనం, మెదడు సంబంధిత ఆటలు ఆడించి, పిల్లలను చైతన్యవంతులను చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ డాక్టర్ వెంకటేష్ పాలకుల, జోనల్ కో-ఆర్డినేటర్ సతీష్ జంజిరాల తదితరులు పాల్గొన్నారు.

# శివలింగ అర్చన కొరకు మట్టి శివ లింగాల తయారీ



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో గల శ్రీ నగరేశ్వర,శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో మట్టి శివలింగాల ప్రతిమలను తయారు చేశారు.ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని కాశీలో జరిగే శివలింగ అర్చన కొరకు శివలింగాల ప్రతిమల తయారికి బోధన్ పట్టణంలోని శ్రీ నగరేశ్వర ఆలయానికి మట్టి పంపించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్య వైశ్య మహిళలు మంగళవారం వరకు 500 శివలింగాల ప్రతిమలను పూర్తి చేశారు.మొత్తం 2000 శివలింగాలు తయారు చేసి కాశీ కి పంపించడం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.సాయంత్రం నాలుగు గంటల నుండి ఆలయంలో శివలింగాల ప్రతిమలు చేయడానికి మహిళలు విచ్చేయాలని .ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహిళలు గంజి ధనలక్ష్మి, కొత్త పద్మావతి, కంటాల అనూరాధ, చింతల పద్మ, జయశ్రీ, చిదుర వరలక్ష్మి, పార్శి రమ,బచ్చు శివలక్ష్మి, ప్రమీల కన్నె ప్రతిభ ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
12-06-2023



# వర్షాకాలంలో విషజ్వరాల వ్యాప్తిని నియంత్రించాలి



రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రానున్న వర్షాకాలంలో విషజ్వరాల వ్యాప్తిని పూర్తిగా నివారించేందుకు అవ సరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమీషనర్ అనతి రామచందర్ లతో కలిసి అన్ని జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు), జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యశాఖ, సంబంధిత శాఖల అధికారులతో విషజ్వరాల వ్యాప్తి నియంత్రణ, త్రాగునీరు, పారిశుద్ధ్యం ఇతర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ,వర్షా కాలంలో విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసు కోవడంతో పాటు పాటించ వలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని,అంటు వ్యాధులైన అతిసార,కలరా, టైఫాయిడ్, మలేరియా,డెంగ్యు ఇతరత్రా వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని,దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా లార్వా దశలోనే వాటిని నిరోధించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగు కాలువలలో చెత్తా, చెదారం పూడిక లేకుండా శుభ్రపరచాలని, నివాస ప్రాంతాలు, రోడ్లపై చెత్త, చదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించాలని, మురుగునీరు నిల్వ లేకుండా గుంతలను పూడ్చి, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, మంచినీటి పైపుల లీకేజి అరికట్టాలన్నారు. నీటిని బాగా కాచి, చల్లార్చి, త్రాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, డెంగ్యూ దోమల వృద్ధిని అరికట్టడంలో భాగంగా నివాస ప్రాంతాలలో ఖాళీ డబ్బాలు, టైర్లు, కొబ్బరి చిప్పలలో నీటి నిల్వలు లేకుండా వారంలో ఒక రోజు డ్రైడే పాటించాలని, త్రాగునీరు, ఆహారం తీసుకునే సమయంలో శుభ్రత పాటించాలని, నివాస, లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వలు తొలగించాలని, గుంతలను పూడ్చాలని, నీటి నిల్వ ప్రాంతాలలో ఆయిల్ బాల్స్, బ్లీచింగ్, ఫినాయిల్ పిచికారీ చేయాలని,ఫాగింగ్ ప్రతి రోజు సాయంత్రం చేయాలని, త్రాగునీటి వనరులు,ట్యాంకులను క్లోరినేషన్ చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని ,ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని,పరిసరాల పారిశు ద్ధ్యంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.వర్షాలు కురిసే సమయంలో ప్రజలకు నీరు,ఎత్తైన భవనాలు,చెట్లకు దూరంగా ఉండాలని,విద్యుత్ పరికరాల వాడకం నివారించాలని,పిడుగుపాటు సమయంలో మొబైల్ ఫోన్లు,ఇనుముతో చేయబడిన గొడుగులు వినియోగించకూడదని సూచించారు.పిడుగుపాటుకు గురైన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించి,కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాహుల్ మాట్లాడుతూ,వర్షాకాలంలో జిల్లాలో ప్రజల రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరద ప్రభావిత లోతట్టు ప్రాంతాలను గుర్తించి,ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని,ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. నీటి గుంతలు, మురుగు కాలువలు, రోడ్లపై వర్షపు నీటి నిల్వ ఉండకుండా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. ఉరుములు, మెరుపుల సమయంలో తీసు కోవలసిన జాగ్రత్తలు, పిడుగు పాటుకు వారిని రక్షించేందుకు తీసు కోవలసిన చర్యలపై అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేస్తు న్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విఠలేశ్వర దేవాలయ వార్షికోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ కేంద్రములో గల శ్రీ పాండురంగ విఠలేశ్వర దేవత, అయ్యప్ప సహిత, ఆంజనేయ శివ పంచాయతన సహిత,ఆలయ మొదటి వార్షోకోత్సవం,ఆలయ నిర్మాణ కర్తలు,అర్బన్ బిగాల గణేష్ గుప్త,వారి సోదరులు తెలంగాణా గ్లోబక్ కో ఆర్డినేటర్,ఎన్ ఆర్ ఐ బిగాల మహేష్ గుప్తా ఆధ్వర్యములో ఘనంగా జరిగింది. అలాయాన్ని రకరకాల పూలతో అలంకరించి,ఉదయం దేవతల ప్రత్యేక అభిషేకలు నిర్వహించారు.వేద పండితుల చేత హొమం నిర్వహించి అందరూ శుఖ సంతోషాలో యుండాలని మొక్కులు తీర్చు కున్నారు. మహిళలు,యువతి యువకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వకులు భక్తులకు,దేవతల ప్రసాదంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## బడిబాట కార్యక్రమంలో చైర్మెన్




టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

మాక్లూర్ మండల బోర్గం గ్రామంలో చైర్మన్ దాదాన్న గారి విట్టల్ రావు ఉపాధ్యాయులుతోకలిసి బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంటి ఇంటికి వెళ్లి పెద్దలు పనికి. పిల్లలు బడికి అనె నినాదంతో గ్రామంలో అందరికి అవగాహన కల్పించారు. గవర్నమెంట్ బడిలో చేర్పించాలని, అందరికి చెప్పడం జరిగింది.మరియు అమ్మ ఆదర్శపాఠశాలకింద స్కూల్ లలో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి ఇంస్పెక్షన్ చేస్తూ రేపటి వరకు పని పూర్తిగా కంప్లీట్ చెయ్యాలని అదేశం ఇవ్వడం జరిగింది.మాక్లూర్ మండల. కృష్ణనగర్లో మీషన్ భగీరథ ఇంటింటికి సర్వే, అధికారులతో కలసి పర్యవేక్షించడం జరిగింది.కార్యక్రమములో,జిల్లా పరిషత్ చైర్మన్ దదన్నగారి విట్టల్ రావు తో పాటు ఎంపీడీఓ జె క్రాంతి ఏఈ /మిషన్ భగీరథ దివ్యభారతి, ఏఈ /పి ఆర్. శ్రీనివాస్,రెండవ కార్పొరేటర్ రాయిసింగ్, మాక్లూర్ గ్రామపంచాయతీ సెక్రెట్రి రాకేష్,ఎంపీటీసీ వెంకటేష్, కారోబార్ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## కోలిండియా మాదిరిగా ఓపిడి చార్జీలు చెల్లించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బొగ్గు గని కార్మికులకు, అధికారులకు సింగరేణి యాజమాన్యం చెల్లించే ఒపిడి ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని గతంలో ఉన్న 350 రూపాయల నుండి రూ.1200లకు పెంచి,కోలిండియాలో అమలు చేస్తున్నారని,దానిని సింగరేణిలో సైతం అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డ్ సభ్యుడు మంద నరసింహారావు మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సవరించిన ఓపిడి చార్జీలను సిపిఆర్ఎంఎస్ కార్డు ఉన్నవారికి సైతం వర్తించేలా ఒప్పందం చేసుకొని, కోలిండియా దాని అనుబంధ సంస్థలోని అన్ని సంస్థలలో చెల్లిస్తున్నందున సింగరేణిలో సైతం కోలిండియా లో చెల్లిస్తున్న ప్రకారం చెల్లించాలన్నారు. కోలిండియాలో సిపిఆర్ఎంఎస్ కార్డు ఉన్న దంపతులకు ఒక్కొక్కరికి 25వేల రూపాయలు మెడికల్ రీయంబర్స్మెంట్ కు ఒప్పందం చేసుకున్నామని, ప్రచారం చేసుకొని,సింగరేణిలో జరిగిన సిపిఆర్ ఎంఎస్ ట్రస్ట్ బోర్డులో గెలిచిన సంఘాలకు అవకాశం ఇవ్వడం వల్ల ఆ సంఘాలు యాజమాన్యానికి అనుకూలంగా ఉండి, ఆ ఒప్పందం అమలుకు యాజమాన్యాన్ని ఒప్పించ లేకపోయాయని ఆరోపించారు. సింగరేణిలోని సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డులో అన్ని యూనియన్లకు అవకాశం కల్పించాలని, సింగరేణిలోనూ కార్మికుల దంపతులకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయలు మెడికల్ రీయింబర్స్మెంట్ చెల్లించి, రిటైర్డ్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# 24వ మహాజన సభ



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ మండలకేంద్రం ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో, మాక్లూర్ మండల ఇంటిదీపం ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం యొక్క 24 వ వార్షిక మహజన సభ సమావేశం,బోపతి చిన్నమ్మ అధ్యక్షతనలో నిర్వహించారు. ముందుగా జ్యోతిని వెలిగించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 26 గ్రామాల సభ్యులు హాజ హాజరయ్యారు. 2023- 2024 ఆర్థిక స,,రం సభ్యుల వారి అవసరాల నిమిత్తం,1 కోటి 58 లక్షల ఋణాలు ఇవ్వటం జరిగిందని,ఈ ఆర్థిక సంవత్సరంలో 20 లక్షల వరకు మిగులు వచ్చిందని అధ్యక్షురాలు తెలియ జేశారు.ప్రతి సభ్యురాలు తీసుకున్న ఋణం క్రమం తప్పకుండా కట్టుకోవాలని చెప్పారు.2024-2025 ఈ వచ్చే సంవత్సరంలో,20 కొత్త సంఘాలు చేయాలని తీర్మాణించడం జరిగిందని అధ్యక్షురాలు తెలియజేశారు. అలాగే సభ్యుల అవసరాలకు 1 కోటి 70 లక్షలు ఋణాలు ఇవ్వాలని మహజన సభ తీర్మా నించటం జరిగింది.ఈ సమవేశానికి ఇంటిదీపం ఉత్పత్తుల పరస్పర సహకారం సంఘం అధ్యక్షురాలు బోపతి చిన్నమ్మ తోపాటు మండల కో- ఆప్షన్ సభ్యులు కోక హైమద్,మాక్లూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ దర్గల అనిత, కమిటి సభ్యులు పెద్దమ్మ, పుష్పబాయి, ఉషారం చంద్రకళ, వల్లమ్మ, సంపూర్ణ, మ్యాక్స్ మేనేజర్ ప్రభాకర్, ఫీల్డ్ ఆర్గనైజర్ దుడ్డు ముత్తన్న,రుచిత, సంఘ సభ్యులు హాజరయ్యారు.

## తాగునీటి సదుపాయం కల్పించండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డు గణేష్ నగర్ లో సుమారు 15,20 కుటుంబాలకు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్నాయని, గతంలో మిషన్ భగీరథ పైప్ లైన్ వేయకపోవడంతో అక్కడి కుటుంబాలు నీటి కొరకు ఇబ్బందులకు గురవుతున్నారని,వెంటనే వారికి నీటి వసతి కల్పించాలని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ కోరారు.ఈ మేరకు మంగళవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేశారు.స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే మున్సిపల్ బృందాన్ని ఆ ఏరి యాకు పంపించి,త్వరలోనే ఆ కుటుంబాలకు నీటి వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అజీమోద్దీన్ మాట్లాడుతూ,సమస్యపై వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్,పట్టణ అధ్యక్షుడు నదిపట రాజ్ కుమార్,సభ్యులు ఎండి జావిద్ పాషా,సాయి,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సంఖ్యకు తగిన విధంగా బస్సులు ఏర్పాటు చేయాలి



కులాస్పూర్ గ్రామానికి బస్సులను ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రయాణికుల సంఖ్యకు తగ్గట్టు బస్సులను ఏర్పాటు చేయాలని,కులాస్పూర్ గ్రామానికి బస్సులను పంపాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యా రాణి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కానీ అనేక రకాలుగా ప్రయాణికులకు బస్సులో సీట్లు దొరకగా కష్టాలు పడుతున్నారన్నారు. అదేవిధంగా అనేక గ్రామాలకు ఇప్పటివరకు బస్సు సౌకర్యాలు కూడా లేవని తెలిపారు.కులాస్పూర్ గ్రామానికి మోపాల్,డిచ్పల్లి వైపు నుంచి బస్సు సౌకర్యం కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. మహిళలకు ప్రయాణికులకు,వారి సంఖ్యకు తగిన విధంగా బస్సు సౌకర్యాలను కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తారని అధికారులను,ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శకుంతల ,కార్యదర్శి గౌరక్క,జిల్లా నాయకులు లలిత,అమూల్య,భాగ్య,సువర్ణ పాల్గొన్నారు.

## వరద నీటి కాలువ నిర్మాణా పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని అరుణోదయ కాలనీ నుండి హైకోర్టు కాలనీ వరకు నిర్మిస్తున్న వరద నీటి కాలువ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అధికారులు కాలనీ వాసులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీలైనంత త్వరగా వరద నీటి కాలువ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటకప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో రమేష్ బాబు,డిఈ దామోదర్,ఏఈచంద్ర శేఖర్,వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కళలకు,కళాకారులకు కొదవలేదు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో కళలకు,కళాకారులకు కొదవలేదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గారు తూముల నరేష్, కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్, మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లక్ష్మణ్ పటేల్, విశ్వనాథ ఆలయం డైరెక్టర్ వడ్నాల రవీందర్, చింతకింది మల్లయ్య లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవనంలో జిల్లా నృత్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు ఎంతో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై, ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల కళ ప్రదేశాలు ఆద్యాంతం వీక్షకులను అలరించాయి. దాదాపు 300 మందికి పైగా కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని, శాస్త్రీయ, జానపద, సినిమా విభాగాల్లో తన అద్భుత ప్రదర్శన కనబరిచారు. అనంతరం పోటీలో పాల్గొన్న కళాకారులను అతిథులు ప్రశంస పత్రాలు, బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షుడు రాకం సంతోష్, గౌరవ అధ్యక్షుడు హనుమండ్ల మధుకర్, సీనియర్ డ్యాన్స్ మాస్టర్లు లక్ష్మణ్, అర్జున్, రమేష్, శ్యామ్, వెంకటేష్, గిరి, దినేష్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రైవేటు పాఠశాలల బస్సులు ఫిట్నెస్ కలిగి ఉండాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు పేర్కొన్నారు. టీజీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం బోధన్ పట్టణంలోని ఆర్టీఏ శాఖ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల బస్సులు ఫిట్నెస్ కండిషన్ తో పాటు బస్సు డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ ఉండేలా చూడాలన్నారు.పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల ప్రాణాలపై బాధ్యతతో వ్యవహరించి స్థాయికి మించి విద్యార్థులను బస్సులో తరలించవద్దని వారు సూచించారు. బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.పాఠశాలల ప్రారంభానికి ముందే బస్సుల ఫిట్నెస్ ను పరిశీలించాలని కోరారు. నిబంధనలు పాటించని పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ను కోరారు. ఈ కార్యక్రమంలో శివ పాల్గొన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
12-06-2023




# విత్తన కుంభకోణంపై ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - తొర్రూరు:

వర్షాకాలం రైతాంగానికి అవసరమగు జిలుగు, పచ్చిరొట్ట తదితర విత్తనాల కుంభకోణంలో తొర్రూర్ వ్యవసాయ అధికారులు పరస్పర విరుద్ధ ప్రకటనల నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జోక్యం చేసుకోవాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపందా) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం తోర్రుర్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ సుమారు 1600 బస్తాలు బోగస్ పేర్లతో ఇతర రాష్ట్రాలలో అమ్ముకునే వ్యవసాయశాఖ అధికారులు తప్పు నాది కాదంటే నాది కాదంటూ పరస్పర విరుద్ధ ప్రకటనలు చేయడం సరికాదు. ఇంత పెద్ద కుంభకోణం విషయంలో రైతుల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఎమ్మెల్యే జోక్యం చేసుకొని సమగ్ర జ్యుడిషియల్ విచారణకు ఆదేశించాలని రవి కోరారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాకుండా వేరే అధికారులను పంపించి మొక్కుబడి విచారణ వల్ల జరిగిన అవినీతి అక్రమ కుంభకోణం బయటికి రావటం లేదన్నారు. సొంత శాఖ అధికారులు జరిపే విచారణలో పారదర్శకత లోపిస్తుందని గతంలో అనేక అనుభవాలు ఉన్నాయన్నారు. సమగ్ర విచారణకు జ్యుడీషియల్ ఎంక్వైరీ కమిటీ వేసి విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. లేదంటే ఐక్యంగా ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన దృష్ట్యా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వాటి పైన దృష్టి సారించి, పరిష్కారానికి తగు ప్రణాళికను రూపొందించాలని కోరారు. గత ప్రభుత్వ కాలంలో పాలకుర్తి నియోజకవర్గంలో అపరిష్కృతంగా పెండింగ్లో ఉన్న సమస్యలను ఎన్నికల సందర్భంలో లేవనెత్తుతూ అనేక హామీల వర్షం కురిపించారని వాటి పరిష్కారానికి పని ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని కోరారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ... డివిజన్ కేంద్రమైన తొరూరు పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల తరలింపు, ఎస్ టి ఓ కార్యాలయం ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు, పెద్ద చెరువు ట్యాంకబండ్ గా మార్చే ప్రణాళిక తదితర సమస్యలు ఉన్నాయని వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, పల్లెల పాపారావు, ఇరుగు అనిల్, చింతా నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ నాయకుల ఫిర్యాదుతో అక్రమ నిర్మాణాన్ని పరిశీలించిన డిఎల్పిఓ

### అక్రమ నిర్మాణానికి అండదండలు అందిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ బీఎస్పీ నాయకుల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



అబ్దుల్లాపూర్మెట్ మెట్ మండలం పరిధిలోని గౌరెల్లి గ్రామంలో జి ప్లస్ టు అక్రమ పర్మిషన్ తీసుకొని జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాన్ని నిర్మిస్తున్న యజమానిపై అందుకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసు కోవాలంటూ బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అయినా అధికారుల నుండి స్పందన కరువ వడంతో పట్టువదలని విక్ర మార్కుడులా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న అక్రమార్కులపై వారికి కొమ్ము కాస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేదాకా పట్టు వదిలె ప్రసక్తి లేదంటూ భీష్మించుకు కూర్చున్నారు బీఎస్పీ నాయకులు. ఈ క్రమంలో గత నెల 22న అక్రమ నిర్మాణాలపై బీఎస్పీ నాయకులు గ్యార మల్లేష్ డిపిఓ, డి.ఎల్. పి.ఓ లకు ఫిర్యాదు చేయడంతో తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులిపేసుకున్నారని గ్యార మల్లేష్ ఆరోపించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి,ఎంపీఓ కనుసనల్లోనే అక్రమ నిర్మాణాలు చురుకుగా సాగుతున్నాయని మంగళవారం తెల్లవారుజామున అక్రమ నిర్మాణానికి స్లాబ్ వేయడానికి పనులు వేగవంతం చేస్తున్నట్లు సమాచారం అందుకున్న తాను ఎంపీఓ,పంచాయతీ కార్యదర్శి లకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరిగిందని,మొదటినుండి అక్రమ నిర్మాణ దారునికి కొమ్ముకాస్తున్న అధికారులు అక్రమ నిర్మాణదారుడుతో కుమ్మక్కై అక్కడ ఎలాంటి నిర్మాణం పనులు జరగడం లేదంటూ దాటేశారన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించిన డి.ఎల్.పి.ఓ. మందసాధన గౌరెల్లిఅక్రమంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని పరిశీలించడం జరిగిందని,అక్రమ నిర్మాణానికి సంబంధించిన అన్ని విషయాలు ఆమె దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని గ్యార మల్లేష్ తెలిపారు. డి ఎల్ పి ఓ మంద సాధన వెంట ఎంపీఓ వినోద, పంచాయతీ కార్యదర్శి శశిధర్,ఎంపీటీసీ గ్యార బాలలింగస్వామి, బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్, అబ్దుల్లా పూర్మెట్ మండలం అధ్యక్షులు చిత్రం కృష్ణ, చంచల ధనరాజ్,చిరంజీవి ఉన్నారు.

## పోగొట్టుకున్న 81 సెల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన ఎల్బీనగర్ పోలీసులు




టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 81 మొబైల్ ఫోన్లు బాధితులు పోగొట్టుకున్న కొద్ది సేపటికే సిఈఐఆర్ పోర్టల్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిఫికేషన్ రిజిస్టర్) ద్వారా ఎల్బీనగర్ ఏసిపి ఏ.కృష్ణయ్య పర్యవేక్షణలో ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎల్. రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏసిపి ఏ. కృష్ణయ్య చేతుల మీదుగా 81 మొబైల్ ఫోన్ల ఆచూకీ గుర్తించి సంబంధిత ఫోన్ యజమానులకు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తాము పోగొట్టుకున్న ఫోన్లను తిరిగి తక్కువ వ్యవధిలో తమకు అప్పగించిన ఎల్బీనగర్ పోలీసులకు ఫోన్ యజమానులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నడిరోడ్డుకు చెట్టు విరిగి పడ్డ పట్టించుకోని అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో పద్మశాలి కాలనీలో కల్యాణ మండపం వెనకాల గత నాలుగు రోజులుగా చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడి ఉన్నది కాలినివాసులు చానా ఇబ్బందిగా ఉన్నది అని కార్లకు బైకులకు రాకపోకలు ఇబ్బందిగా ఉందని గ్రామపంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు చెబుతున్నారు అధికారులు పట్టించుకోని త్వరగా చేయాలని ప్రజలు కోరుతున్నారు

## రోడ్డుకు అడ్డంగా చెట్లు కొట్టి వేసిన పట్టించుకునే అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో పద్మశాలి కాలనీలో చెట్లను కొట్టివేసి నడి రోడ్డుకి అడ్డంగా పడేశారు ప్రజలు మేము ఎలా వెళ్లాలి అని ప్రశ్నించగా మాకు కరెంటు తీగలకు అడ్డుగా ఉన్నాయి అందుకనే మేము కొట్టేసాము అని చెబుతున్నారు వాస్తవానికి అవి కరెంటు తీగలకు అడ్డుగా లేవు ప్రజల్ని ఇబ్బంది పెట్టాలని చేస్తున్నారని కాలనీ వాసులు చెబుతున్నారు..

## ఈద్గా లో ఏర్పాట్ల కోసం ఎమ్మెల్యే ను కలిసిన ముస్లిం మైనారిటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



బక్రీద్ పండుగ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఈద్గా లో ఏర్పాట్లు చేయాలనీ, అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమీన్ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ని మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ముస్లిం మైనారిటీ లతో కలిసి ఈద్గా లో చేపట్టబోయే ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి కావలసిన ఏర్పాట్లను చేపట్టాలని చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా అంజుమన్ జిల్ల అధ్యక్షులు ఎం.ఎ.రహీం మాట్లాడుతూ ఈ నెల 17 తేదీన నిర్వహించబడు బక్రీద్ పండుగను పురస్కరించుకొని హైదరాబాద్ చౌరస్తా వద్దగల ఈద్గాలో మరియు భువనగిరి చెరువు కట్ట కింద గల నూతన ఈద్గాలో ప్రత్యేక ప్రార్థన కోసం ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు. రెండు ఈద్గాలలో శాశ్వతంగా మౌలిక వసతులు కల్పించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అన్ని వసతులు కల్పిస్తానని హామీ ఇవ్వడంతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్ చౌదరి అమీన్ మైమన్ ఫారూఖ్ ఇంతియాజ్ ఇస్తే సుజావుద్దీన్, రఫీ ఉద్దీన్ గౌరీ ఓవైస్ చిస్తి మజార్, హమీద్ పాల్గొన్నారు

## బాల కార్మిక రహిత యాదాద్రి జిల్లాగా తీర్చిదిద్దుదాం..

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవీలత

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

"ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం" సందర్భంగా బుధవారం ఉదయం 09 గంటలకు భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో సదస్సు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవీలత మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం, యాదాద్రి భువనగిరి జిల్లా జడ్జి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో "బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన" కోసం సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సదస్సులో ప్రభుత్వఅధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, వ్యాపారులు, వివిధ కర్మాగారాల యాజమాన్యాలు , ప్రజలు పాల్గొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాలల హక్కుల పరిరక్షణ కోసం, బడి ఈడు పిల్లలు బడిలో ఉండే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు.

## సంస్థాన్ ముద్దుబిడ్డకు ఉత్తమ జాతీయ అవార్డు పొందిన రాములు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

16వ తేదీన జరిగేటువంటి తెలుగు సంస్కృతి సేవా ట్రస్ట్ జాతీయ పురస్కార అవార్డు సందర్భంగా తెలం గాణ సంస్కృతి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ మాచవరం గౌరీ శంకర్ మాట్లాడుతూ మట్టిలో ఉన్నటువంటి మాణిక్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చి ఆదర్శమైనటువంటి జీవితాన్ని జీవించడం కోసం మా సేవా ట్రస్ట్ ద్వారా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు ఎంతోమంది తమ కళారూపాల ప్రదర్శన ద్వారా వెలుగులోని రానటువంటి వ్యక్తులను గుర్తించి ముందుకు తీసుకుపోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తూ వారి యొక్క నైపుణ్యాన్ని వాళ్ళ ప్రతిభను గుర్తించి ప్రోత్సాహిస్తూ ముందుకు తీసుకు పోవడంలో ప్రధాన భూమికగా ముందుకు సాగుతున్నాం. ఈ తరాణంలో ప్రతి ఒక్కరికి హాజరై ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ మరియు వద్దామన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నాయిని రాజేందర్ రెడ్డి రవీందర్ రావు దేవాదాయ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దంకి నాగేశ్వరరావు పాల్గొనడం జరుగుతుందని అన్నారు

## 11 మంది ఇంటర్ పాస్..57 మంది పట్టభద్రులు

**న్యూఢిల్లీ:** కేంద్రంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన 71 మంది మంత్రులలో 11 మంది తమ విద్యార్హత 12వ తరగతిగా ప్రకటించగా 57 మంది డిగ్రీ లేదా అంతకుమించి చదువకున్నట్లు వెల్లడించారు. భారతీయ మంత్రుల విద్యార్హతలను విశ్లేషించిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్(ఎడిఆర్) తన తాజా నివేదికలో ఈ వివరాలు వెల్లడించింది. 71 మంది మంత్రులలో 15 శాతం మంది అంటే 11 మంది తమ అత్యున్నత విద్యార్హత 12వ తరగతిగా ప్రకటించినట్లు ఎడిఆర్ తెలిపింది. అయితే మంత్రులలో అధిక శాతం మంది ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండడం విశేషం. మంత్రులలో 80 శాతం మంది అంటే 57 మంది డిగ్రీ, అంతకుమించి విద్యార్హతలు కలిగి ఉన్నట్లు ఎడిఆర్ తెలిపింది.

## నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

### ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్


టైమ్స్ ఆఫ్ వార్త - స్టేట్ బ్యూరో:



నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని, మళ్లీ ఎగ్జామ్ నిర్వహించాలని ఆర్టీఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం హైదారాబాద్ లోని తన నివాసంలో పత్రికా ప్రకటన విడుదల చేసి, మాట్లాడారు. ఈ నెల 14వ తేదీన రావాల్సిన నీట్ ఈ ఫలితాలను ఎన్నికల రిజల్ట్స్ రోజున హడావిడిగా విడుదల చేశారని ఆరోపించారు. నీట్లో ఆల్ ఇండియా స్థాయిలో 67 మంది ఫస్ట్ ర్యాంక్ సాధించారని, వారిలో మొత్తం 720 గాను 719, 718 మార్కులు సాధించారని, నీట్ చరిత్రలో ఇలాంటి ఫలితాలు ఎప్పుడు రాలేదన్నారు. అంతేగాకుండా ఒకే సెంటర్ నుంచి 8 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకులు సాధించారని, ఎగ్జామ్ నిర్వహణలో జరిగిన లోపాలకు ఇదే నిదర్శనమన్నారు. టెక్నికల్ సమస్యల వలన పరీక్షను లేట్గా నిర్వహించి, నిర్ణీత సమయంలోనే పరీక్ష ముగించారని, దీంతో సమయం కోల్పోయిన విద్యార్థులు కోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. హడావిడిగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బాధిత విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలుపుతామని ప్రకటించారని, దీనివలన మెరిట్ స్టూడెంట్స్ తీవ్రంగా నష్టపోయారన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పై సీబీఐ విచారణ జరిపించాలని, లేకుంటే ఆర్టీఐ ఇండియా నేతృత్వంలో ఆందోళనలు చేపడుతామని చంటి ముదిరాజ్ హెచ్చరించారు.

## టెస్కాబ్ చైర్మన్ మార్నేనికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - వర్ధన్నపేట:



టెస్కాబ్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించి, వరంగల్ జిల్లాకు మొట్టమొదటిసారి విచ్చేసిన సందర్భంగా వరంగల్ జిల్లా డిసిసిబి బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో వర్ధన్నపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, కాంగ్రెస్ నాయకులు చీటూరి రాజు కలిసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## గాజాలో కాల్పుల విరమణకు యుఎన్ భద్రతా మండలి పిలుపు

### తీర్మానం ఆమోదించిన మండలి

### ఇజ్రాయెల్, హమాస్ పోరు అంతం లక్ష్యం

గాజాలో ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఎనిమిది మాసాలుగా సాగుతున్న యుద్ధం ముగింపు లక్ష్యంగా కాల్పుల విరమణ ప్లాన్ను ధ్రువీకరిస్తూ ఐక్యరాజ్య సమితి (యుఎన్) భద్రతా మండలి తన తొలి తీర్మానాన్ని సోమవారం ఆమోదించింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించిన కాల్పుల విరమణ ప్రతిపాదనను యుఎస్ ప్రాయోజిత తీర్మానం స్వాగతించింది. బైడెన్ ప్రతిపాదనను ఇజ్రాయెల్ అంగీకరించిందని అమెరికా తెలిపింది. మూడు దశల ప్లాన్కు అంగీకరించవలసిందిగా పాలస్తీనా తీవ్రవాద వర్గం హమాస్ను తీర్మానం కోరింది. ఈ ప్రతిపాదనను తాము 'సకారాత్మకంగా' భావిస్తున్నట్లు హమాస్ తొలుత తెలిపింది. 'తీర్మానంలోని షరతులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా, బేషరతుగా పూర్తిగా అమలు చేయాలని' ఇజ్రాయెల్, హమాస్లను తీర్మానం కోరింది. తీర్మానానికి అనుకూలంగా భద్రతా మండలిలోని 15 మంది సభ్యులలో 14 మంది వోటు వేయగా, రష్యా గైర్ హాజరైంది. అంతకుముందు సోమవారం విలేకరులతో అమెరికాఉప రాయబారి రాబర్ట్ వుడ్ మాట్లాడుతూ, 'ఈ యుద్ధాన్ని కనీసం తాత్కాలికంగానైనా ఆపడానికి అత్యుత్తు, అత్యంత వాస్తవిక అవకాశం'గా పేర్కొంటున్న తీర్మానాన్ని 15 మంది భద్రతా మండలి సభ్యులూ సమర్థించాలని అమెరికా కోరుతున్నదని తెలియజేశారు. అయితే, మూడు దశల కాల్పుల విరమణ ప్లాన్కు ఇజ్రాయెల్, హమాస్ అంగీకరిస్తాయా అనేదే ప్రశ్న. కానీ, ఐక్యరాజ్య సమితిలోని అత్యంత శక్తిమంతమైన మండలిలో తీర్మానానికి గట్టి మద్దతు లభించడం ఈ ప్రతిపాదనకు అంగీకరించేలా ఉభయ పక్షాలపై మరింత ఒత్తిడి తీసుకువస్తుంది.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
12-06-2023

6


## ప్రజావాణికి దరఖాస్తులు వెల్లువ

**హైదరాబాద్:** ప్రజావాణికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జి చిన్నారెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతోపాటు నోడల్ అధికారి దివ్యతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ డ్రైవర్ కమ్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలల్లో పెరిగినందున ప్యాకేజీ పెంచాలని కోరారు. అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 702 దరఖాస్తులు నమోదయ్యాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 219 దరఖాస్తులు, మున్సిపల్ శాఖకు సంబంధించి 54, హోం శాఖకు సంబంధించి 52, హౌసింగ్ శాఖకు సంబంధించి 44, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 46, ఇతర శాఖలకు సంబంధించి 287 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు శ్రీమతి దివ్య, ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించండం తో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ రాధక్క (నిర్మలక్క)కు జోహార్లు!

**సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ తెలంగాణ రాష్ట్ర కమిటీ**

టైమ్స్ ఆఫ్ వార్త – స్టేట్ బ్యూరో:



ప్రముఖ ప్రతిఘటనోద్యమ, విప్లవోద్యమ నాయకురాలు, కామ్రేడ్ రాధక్క అలియాస్ నిర్మల (86) మంగళవారం ఉదయం 9 గంటలకు హైదరాబాదులో మరణించారు. ఆమె గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆమె కుమార్తె ఇంటి వద్ద ఉంటూ వైద్య చికిత్సను పొందుతున్నారు. ఆమె పార్థీవ దేహం సింగరేణి కాలనీలోని కుమార్తె ఇంటి వద్ద ఉన్నది. ఆమె అంత్యక్రియలు 13వ తేదీ గురువారం ఉదయం జరుగుతాయని తెలిపారు. ఆరు దశాబ్దాలకుపైగా విప్లవోద్యమం లో సిపిఐ(ఎం.ఎల్) చంద్ర పుల్లారెడ్డి నాయక త్వంలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ పనిచేశారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ఆమె ప్రముఖపాత్ర వహించా రు. కడదాకా పీడిత ప్రజల ఉద్యమంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. సుదీర్ఘకాలం అజ్ఞాతవాసంలో గడిపారు. అతివాద మితవాదాలకి వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం పోరాటం చేశారు. విప్లవోద్యమంలో ఆమె వివిధ బాధ్యతలు వహించారు. ఆమె పైన ప్రభుత్వం అనేక కుట్ర కేసులు బనాయించింది. సాధారణ కార్యకర్త నుండి కేంద్ర కమిటీ సభ్యురాలు వరకు విప్లవోద్యమంలో వివిధ బాధ్యతలు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో గిరిజనుల మధ్య పనిచేశారు. దున్నే వానికే భూమి కొరకు పనిచేశారు. సుదీర్ఘకాలం అజ్ఞాత జీవితం గడిపారు. విప్లవఉద్యమంలో కొంతకాలం జైలు జీవితం కూడా గడిపారు. కామ్రేడ్ రాధక్క మృతికి సిపిఐ(ఎమ్.ఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర కమిటీ వినమ్రంగా జోహార్లు తెలియ జేస్తున్నది! వర్ధిల్లాలి విప్లవకారుల ఐక్యత! జోహార్ కామ్రేడ్ రాధక్క! అంటూ తెలంగాణ రాష్ట్ర కమిటీ సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ కార్యదర్శి సైదయ్య తెలిపారు.

## రామోజీరావు కుటుంబసభ్యులను పరామర్శించిన సిఎం రేవంత్

**హైదరాబాద్:** రామోజీ గ్రూపు సంస్థల అధినేత స్వర్గీయ రామోజీరావు కుటుంబసభ్యులను సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం పరామర్శించారు. రామోజీ ఫిలింసిటీలోని ఆయన నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రామోజీ చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, తెలుగు మీడియా దిగ్గజం రామోజీ రావు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. రామోజీ రావు చేసిన సేవలను గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆయన అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అయితే, బిజీ షెడ్యూల్ వల్ల రామోజీ రావు అంత్యక్రియలకు సిఎం రేవంత్ రెడ్డి హాజరు కాలేదు. ఈ నేపథ్యంలోనే సిఎం మంగళవారం రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లి రామోజీ రావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. సిఎం రేవంత్ వెంట మంత్రి తుమ్మల, ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### యాదాద్రి భువనగిరి జిల్లా

## రాష్ట్రంలోనే అభివృద్ధికి, ఐక్యతకు మారుపేరుగా ఎదగాలి

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ శాఖలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి**

**అధికారులు చిత్తశుద్ధితో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తేనే ప్రభుత్వం ముందుకు సాగుతుంది**

**.ప్రజా పరిపాలనలో అధికారులు చిత్తశుద్ధితో పని చేయకపోతే చర్యలు తప్పవు?**

**విద్య సర్వోతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిషన్ ఏర్పాటు..**

**ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య హెచ్చరిక**

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అధికారులు, ప్రజా ప్రతినిధులు చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలలో చిత్తశుద్ధితో పాలుపంచుకుంటేనే ప్రభుత్వం ముందు పోతుందని ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. యాదాద్రి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఆయనతోపాటు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టరు హనమంత్ కే. జెండగే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించాలంటే వారు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే ప్రభుత్వం ముందుకు పోవడమే గాక ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఆయన వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు గత ప్రభుత్వ హాయంలో నిర్వహించిన విధులకు భిన్నంగా అభివృద్ధి పనులలో చిత్తశుద్ధితో ప్రజలతో మమేకమై కృషి చేసినాడే యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి పథంలో చేరిపోతుందని ఆయన వివరించారు. రాబోవు రోజుల్లో భారీగా వర్షాలు పడనున్నాయని, విద్యాసంస్థలు తెరుచుకొని ఉన్నాయని, జిల్లా కలెక్టర్ అంది శాఖల అధికారులతో సమయానుకూలంగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ తీసుకుపోయే అత్యవసర పనులతో పాటు చేపట్టే అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని బిర్లా ఐలయ్య అన్నారు. అభివృద్ధి పనులతో పాటు ఇష్టంతో ప్రజా ప్రతినిధులతో మమేకమై పనిచేయని అధికారులపై కలెక్టర్ కొరడా జూలించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్ హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యావకాశాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమీషన్ ను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి ప్రభుత్వ బడులను ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల భర్తీలను డిప్యుటేషన్, బదిలీల ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు పనులను పరిశీలిస్తూ మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పాఠశాలలను బుధవారం నుండి తిరిగి ప్రారంభించాలని, వారి చేతుల మీదుగా విద్యార్థులకు డ్రెస్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి, వసతుల కల్పన కోసం ప్రతి మండలానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేశారని, అందుకు తగినట్లుగా పనులు పూర్తి చేయాలని కోరారు, అంతేగాక విద్యార్థుల సంఖ్య పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. విద్యా శాఖ మీద ప్రత్యేక సమీక్ష నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. గ్రామ పంచాయితీ లలో పురోగతిలో ఉన్న పన్7లను వెంటనే పూర్తి చేసుకోవాలని, వర్షాలు ప్రారంభమైనందున రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కోరారు. సిద్ధం చేసిన రివైజ్డ్ ఎస్టిమేట్స్ ల అనుమతుల కోసం సంబంధిత అధికారులకు పంపాలని, శాంక్షన్ అయిన పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని సంబంధిత అధికారులతో కోరారు, పంచాయితీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనుల తనిఖీ చేయాలని, మిషన్ భగీరథ పనులను ప్రాముఖ్యతగా భావించి పూర్తి చేసుకోవాలని,



ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా చేయాలని వివరించారు. పైప్ లైన్ల లీకేజీలను అరికట్టాలని, పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున విద్యార్థుల సౌకర్యం కోసం మారు మూల ప్రాంతాలలో ఆర్.టి.సి. బస్సులను నడపాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ఆదేశించారు. అలాగే ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకం క్రింద ఉచిత ఆర్ టిసి బస్సు సౌకర్యాన్ని మహిళలు ఉపయోగించుకునేలా ఆర్టీసీ అధికారులు గాక సంబంధిత అధికారులు చుడాలని, ఆర్టీసి బస్సులను అన్ని స్టేజిలలో ఆపాలని ఆర్టిసి డిపో మేనేజరును ఆదేశించారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... విద్యా విధానంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని, విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి 2 వేల కోట్లు కేటాయిస్తామని వాగ్దానం చేశారని తెలిపారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ... గౌరవ ముఖ్యమంత్రి విద్య మీద ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రతి పల్లెలో పాఠశాల ఉండాలని వారి ఉద్దేశ్యమని, అందుకోసమే మూతబడిన బడులను తెరవాలని ఆదేశించారని, ఈ సర్వసభ్య సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు కే.గంగాధర్, పి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీకూ నాయక్, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జూన్ 24 నుంచి 8 రోజుల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

**జూన్ 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక**

**24, 25 తేదీలలో కొత్త ఎంపీల ప్రమాణం**

**జులై 3 వరకు కొనసాగనున్న సమావేశాలు**

**న్యూఢిల్లీ:** ఈనెల 24న 8 రోజుల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానున్నాయి. జులై 3వ తేదీ వరకు జరిగే ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో జూన్ 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరిగే అవకాశముందని వర్గాలు తెలిపాయి. జూన్ 24, 25 తేదీలలో కొత్త పార్లమెంట్ సభ్యులు ప్రమాణ స్వీకరాం చేస్తారని వారు చెప్పారు. లోక్‌సభకు కొత్త స్పీకర్ ఎంపికే ఈ ప్రత్యేక సమావేశాలలో ఎన్‌డిఎ ప్రధాన అజెండాలలో ఒకటి కానున్నది. ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలక భాగస్వామ్య పక్షాలైన తెలుగుదేశం పార్టీ, జనతాదళ్(యు) రెండూ స్పీకర్ పదవిపై కన్నేయడంతో లోక్‌షభ స్పీకర్ పదవిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి 240 స్థానాలు దక్కడం, మెజారిటీకి 32 స్థానాలు తగ్గడంతో బిజెపిలో తిరుగుబాటు ఏర్పడుతుందన్న భయాలు ఆ పార్టీలోనే తలెత్తాయి. పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను కూల్చడంలో ఇటీవలి కాలంలో చురుకైన పాత్ర పోషిస్తున్న బిజెపికి ఇది ఊహించని పరిణామంగా మారింది. అయితే ఇటువంటి పరిస్థితిలో పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం తెలరమీదకు వస్తుంది. ఈ చట్టాన్ని అమలుచేయగల ఏకైక వ్యక్తి స్పీకర్ కావడంతో ఈ పదవి అత్యంత కీలకంగా మారింది. ఎట్టి పరిస్థితిలోను ఈ పదవిని వదులుకోవడానికి ఇష్టపడని బిజెపి మరి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న టిడిపి, జెడియుల డిమాండ్‌ను ఏ విధంగా పరిష్కరిస్తుందో వేచి చూడాలి.

## రాష్ట్రంలో గంజాయి రవాణాపై ఉక్కుపాదం

**ఇప్పటి వరకూ వాహనాల్లో తాజాగా రైళ్లలో అక్రమ రవాణా**

**అధికారుల దాడుల్లో భారీగా పట్టుపడుతున్న గంజాయి**

**అక్రమార్కులపై ఎక్సైజ్‌శాఖ పటిష్టమైన నిఘా**



**హైదరాబాద్ :** హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ ప్రాంతంగా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్సైజ్, పోలీస్‌శాఖలతో పాటు ఇతర విభాగాల ఉన్నతాధికారులను ఆదేశించిన నేపథ్యంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు మరింత కఠినంగా వ్యవహరించనున్నారు. మత్తు మందుల్లో గంజాయి ఒక రకం. దీన్ని తెలంగాణ రాష్ట్రంలో ఒకటి, అర ప్రాంతాల్లో సాగు చేస్తున్నారు. ప్రధానంగా ఒరిస్సా రాష్ట్రంలో గంజాయి సాగు ఎక్కువగా ఉంది. ఎపిలోనూ అక్కడక్కడా గంజాయిని పండిస్తున్నారు. ఈ గంజాయిని హైదరాబాద్‌కు సరఫరా చేసి డబ్బులు సంపాదించడానికి అక్రమార్కులు రోజకో ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. దీంతో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు అక్రమార్కులపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైయ్యారు. ఇటీవల ఎక్సైజ్, పోలీస్, రైల్వే పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో పెద్ద ఎత్తున గంజాయిని పట్టుకున్నారు. నిన్న మొన్నటి వరకూ ఒరిస్సా, భువనేశ్వర్ మీదుగా.. ఖమ్మం నుండి గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తుండేవారు. గంజాయిన పట్టుకోవడానికి నిర్వహిస్తున్న దాడుల్లో కార్లలోనూ, కార్ల డిక్కీల్లోనూ, కార్ డోర్లలోనూ ఎండిపోయిన గంజాయిని ప్యాకెట్లుగా మార్చి రవాణ చేస్తు అధికారులకు పట్టుబడుతున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇటీవల నిర్వహించిన దాడుల్లో పలు వాహనాలను సీజ్ చేశారు. కార్లలో గంజాయిని సరఫరా చేస్తుంటే పోలీసులకు దొరికితే కారుతోపాటు డ్రైవర్, ఓనర్‌లపై కేసులు నమోదు చేస్తుండటంతో గంజాయిని అక్రమ రవాణా చేసే వారు సరికొత్త మార్గాలను ఎన్నుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో గంజాయిని రైళ్లలో సరఫరా చేస్తున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన ఎక్సైజ్‌శాఖ పోలీసుల సహకారంతో రైళ్లలో సోదాలు నిర్వహిస్తూ గంజాయిని పెద్ద ఎత్తును స్వాధీనం చేసుకుంటున్నారు. ప్రధానంగా హైదరాబాద్ మీదుగా వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ గంజాయిని రవాణా చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్‌శాఖ రైల్వే పోలీసుల సహకారంతో గంజాయిని పట్టుకున్నారు. రైళ్లలో అక్రమంగా రవాణా అవుతున్న గంజాయిని పట్టుకున్నా.. నిందితులు.. అక్రమార్కులు మాత్రం తప్పించుకుంటున్నారు. జనవరి 2024 నుండి ఏప్రిల్ వరకూ తెలంగాణ ఎక్సైజ్‌శాఖ 2283.76 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఎన్నికల అనంతరం భద్రాచలంలో వరుసగా 492 కేజీలు, 26, 39.5 కేజీలు. తాండూరులో 56, సికింద్రాబాద్‌లో 62 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిత్యం గంజాయి పట్టుకుంటున్న ఎక్సైజ్ శాఖ యంత్రాంగాన్ని అబ్కారీశాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి అభినందించారు. ఇదే తీరులో హైదరాబాద్‌లో వరుసగా మూడు చోట్ల డ్రగ్స్‌ను పట్టుకున్నారు. కార్లలో, రైళ్లలో గంజాయిని అక్రమంగా సరఫరా చేస్తూ పట్టుపడుతూండటంతో అక్రమార్కులు తీవ్ర భయంతో వణికిపోతున్నారు.

## కొత్త బీర్ల కంపెనీలకు తాత్కాలిక బ్రేక్




**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం బేవరేజెస్ కార్పొరేషన్ ఐదు కొత్త మద్యం కంపెనీలకు ఇచ్చిన లైసెన్సులను తాత్కాలికంగా నిలిపివేసినట్టుగా సమాచారం. మద్యం ప్రియుల నుంచి వ్యతిరేకత, కొత్త కంపెనీల నుంచి వస్తున్న ఉత్పత్తుల నాణ్యత, ప్రామాణికతపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కొన్ని రోజులు ఈ బ్రాండ్‌లను అమ్మవద్దని నిర్ణయించినట్టుగా సమాచారం. సోషల్ మీడియాలో కొత్త బీర్ బ్రాండ్లపై నెటిజన్లు తమ వ్యతిరేకతను కూడా వ్యక్తం చేశారు. దీంతో కొత్త మద్యం బ్రాండ్లపై రాష్ట్రవ్యాప్తంగా చర్చకు తెరలేచింది. కొత్త మద్యం బ్రాండ్ల వ్యవహారం తలనొప్పిగా మారడంతో కొత్త కంపెనీలకు ఇవ్వాల్సిన అనుమతులను తాత్కాలికంగా నిలిపివేసినట్లుగా తెలుస్తోంది. తెలంగాణలో కొత్త బీర్లు సరఫరా చేసేందుకు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఐదు కొత్త కంపెనీలకు అనుమతి ఇచ్చింది. ఈ ఐదు కంపెనీలు తెలంగాణలో దాదాపు 27 రకాల బీర్లను ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేశాయి. లైసెన్సు పొందిన కొన్ని కంపెనీలకు సరైన నేపథ్యం లేకపోవడం, కొన్ని చోట్ల కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు కథనాలు రావడంతో ప్రజల నుంచి, మద్యం ప్రియుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యింది. దీంతో ఆయా కంపెనీల ప్రతినిధులతో చర్చించి వాటికి ఇచ్చే అనుమతులను ప్రస్తుతానికి ప్రభుత్వం నిలిపివేసినట్లు వార్తలు వస్తున్నాయి.

## కారుణ్య నియామకాల వయో పరిమితి పెంపు



**హైదరాబాద్ :** సింగరేణి కా ర్మిక కుటుంబాలు ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న కా రుణ్య నియామకాల వయో పరిమితి పెంపు కా ర్యరూపం దాల్చింది. సింగరేణిలో ఉద్యోగం చే స్తూ అకాల మరణం చెందిన వారి కుటుంబాల్లో ఒకరికి, అనారోగ్యంతో (మెడికల్ అన్‌ఫిట్) ఉ ద్యోగ విరమణ చేసిన వారి పిల్లలను కారుణ్య ని యామకాల కింద ఉద్యోగంలోకి తీసుకుంటా రు. గతంలో 1835 ఏళ్లలోపు వారినే కారు ణ్య నియామకాల కింద తీసుకునే వారు. కరో నా కాలంలో రెండేళ్ల పాటు వైద్య పరీక్షలు ని ర్వహించకపోవడంతో సింగరేణి కార్మికుల నుం చి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీ సుకున్న సిఎం రేవంత్ కారుణ్య నియామకాల వయో పరిమితిని పెంచుతామని హామీ ఇచ్చారు. ఆ యన హామీ మేరకు కారుణ్య నియామకాల వయో పరిమితిని 3540 ఏళ్లకు పెంచుతూ సింగరేణి ఉత్తర్వులు జారీ చేసింది. వయో పరిమితి సడలిస్తూ ఇచ్చిన ఉత్తర్వును 2018, మా ర్చి 9వ తేదీ నుంచి అమలు చేస్తారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 994878066